నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

సోమవారం 03, జూన్ 2024 పేజీలు: 04




# పారదర్శకంగా ప్రజా పాలన

- అమరవీరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్
- అమరవీరులకు నివాళు లర్పించిన కలెక్టర్, ఎస్పీ, ప్రజా ప్రతినిధులు, అధికారులు, జర్నలిస్టులు

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ (జి. శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి):

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సర్వం త్యాగం చేసిన అమర వీరుల ఆకాంక్షలు, ఆశయాల సాధన దిశగా అందరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఐ.డీ.ఓ.సీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆయనతో పాటు స్థానిక శాసనసభ్యులు మిగతా 2లో..







# అమరవీరుల సాక్షిగా ఎమ్మెల్యే సంచలన ప్రకటన

- హైస్కూల్లో పని చేస్తున్న స్వీపర్లకు తన జీతం నుండి వేతనాలు చెల్లించేందుకు నిర్ణయం 2



# సమిష్టి కృషి, నిరంజన్ రెడ్డి వ్యూహం ఫలించింది

- ఎమ్మెల్సీ విజయంపై కేసీఆర్ కితాబ్
- తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి జిల్లా నేతలు
- ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిని అభినందించిన కేసీఆర్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

సమిష్టి కృషి, నిరంజన్ రెడ్డి వ్యూహంతో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి ఘన విజయం సాధించారని మాజీ మిగతా 2లో..



# సమిష్టి కృషి, నిరంజన్ రెడ్డి వ్యూహం ఫలించింది

(మొదటిపేజీ తరువాయి..)

ముఖ్యమంత్రి కేసీఆర్ కితాబ్ ఇచ్చారు. ఆదివారం ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వెలుపడ్డాయి. అలాగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, అంజయ్య యాదవ్, రావుల చంద్రశేఖర రెడ్డి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డిలు హైదరాబాద్ లో కేసీఆర్ ను కలిసి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నవీన్ కుమార్ రెడ్డి దంపతులను జిల్లా నేతలతో పాటు కేసీఆర్ పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు సమిష్టిగా కృషిచేసి నవీన్ కుమార్ రెడ్డిని గెలిపించడం చాలా సంతోషం అన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ మరింత ప్రజల్లోకి దూసుకు వెళ్లి విజయాల కోసం కృషి చేస్తుందని భరోసా కల్పించారు.



# అమరవీరుల సాక్షిగా ఎమ్మెల్యే సంచలన ప్రకటన

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్)-జూన్ 02:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం అమరవీరుల స్థూపం నందు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులైన అమరవీరులకు నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అమరులైన అమరవీరుల స్థూపం సాక్షిగా మన మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని ప్రతి ప్రభుత్వ హై స్కూల్స్‌లోని స్వీపర్లుగా పనిచేస్తున్న స్వీపర్లకి ప్రతీ నేలా నాకు ప్రభుత్వం నుంచి వచ్చే జీతం నుంచి వారికి కొంత రుసుము అందజేస్తానని అన్నారు. అలాగే అతి త్వరలోనే మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న గ్రామాలు, తండాలు పర్యటించి, గ్రామస్థులు, అధికారులతో పాటు సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి గత 10 ఏళ్లలో జరిగిన అభివృద్ధి ఎంటి అనే విషయంలో సమాచారం సేకరించి, గ్రామస్థులతో మాట్లాడి వారి ప్రస్తుత సమస్యల గురించి తెలుసుకొని పరిష్కారం చేయడం జరుగుతుంది. అదే విధంగా మిర్యాలగూడ పట్టణంలోని ప్రతీ వార్డు కూడా సాయంత్రం పర్యటించి వారి సమస్యలు తెలుసుకోవడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమ పూర్తి ప్రణాళిక అతి త్వరలోనే ప్రకటిస్తాం అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులను, అమరులైన అమరవీరులను చరిత్ర ఎప్పటికీ మరిచిపోకూడదు. వారి అందరి త్యాగ ఫలితమే మన ఈ తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రం ఏ ఒక్కరి కష్టమో పోరాటమే కాదు, కవులు, కళాకారులు, విద్యార్థులు, విద్యావంతులు, ఉద్యోగ, ఉద్యమ సంఘాలు ఇలా సకలజనుల కలిసి పోరాడి సాధించుకున్నది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన గౌ,, శ్రీమతి సోనియా గాంధీకి కూడా ప్రతిఒక్కరం కృతజ్ఞతలు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ప్రజా పాలన





(మొదటిపేజీ తరువాయి..)

మేఘా రెడ్డి, జడ్పీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి, జిల్లా ఎస్పీ రక్షిత కే. మూర్తి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, జిల్లా ఉన్నతాధికారులు ఇతర ప్రజాప్రతినిధులు జర్నలిస్టులు కలిసి అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏ ఆశయంతో అయితే ఏర్పడిందో ఆ దిశగా మనందరం కృషి చేసి ప్రతి ఒక్కరికీ సామాజిక న్యాయం, ఆర్థిక ఫలాలు అందించే విధంగా రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం పేదరికంలో వుండి అభివృద్ధికి నోచుకోలేదని, అన్ని రకాల వనరులు ఉన్నా ఆశించిన స్థాయిలో అభివృద్ధి కాకపోవడంతో నీళ్ళు, నిధులు, ఉద్యోగాల కొరకు దశాబ్దాల కాలం పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని పేర్కొన్నారు. సాధించుకున్న రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగు నీరు, తాగు నీరు అందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇదేక్రమంలో ఉద్యోగ ఖాళీలు అన్నీ భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం, ప్రైవేటు రంగంలో సైతం అధిక ఉద్యోగాలు పొందేందుకు ప్రభుత్వం ఉత్తమ పారిశ్రామిక విధానం అవలంభిస్తుందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్రంలో సృష్టిస్తున్న సంపదను సమానత్వం, సామజిక న్యాయం ప్రాతిపదికగా సమస్త ప్రజానీకానికి పంపిణీ జరగాలనే లక్ష్యంతో ప్రభుత్వం పురోగమిస్తున్నదని వెల్లడించారు.

## పారదర్శకంగా ప్రజా పాలన..

తెలంగాణాలో ఇప్పుడు ప్రజా పాలన కొనసాగుతోందని, డిసెంబర్ లో అధికారం చేపట్టిన ప్రభుత్వం ప్రజల ఆశలు, ఆకాంక్షలకి పెద్ద పీట వేసిందన్నారు. తెలంగాణ ప్రజలు కోరుకున్న అసలు సిసలైన మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. అటు పరిపాలనలో పారదర్శకతతోపాటు ప్రజలకు జవాబు దారీగా ఉండే ప్రజాస్వామిక వాతావరణాన్ని నెలకొల్పిందన్నారు. ప్రజలకిచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. నేటి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలకై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు సరికొత్తగా ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించిందని, ప్రభుత్వ అధికారులను జిల్లాలోని ప్రతి పల్లె పల్లెకు, ప్రతి బస్తీకి పంపించి గ్రామ సభలు నిర్వహించడం జరిగిందన్నారు. సంక్షేమ పథకాలకు అర్హులైన వారందరూ దరఖాస్తులు చేసుకోవాలని ప్రజలనుంచి అర్జీలను స్వీకరించడం జరిగిందని తెలిపారు.

మహాలక్ష్మితో మహిళలకు ఉచిత ప్రయాణం కొత్త ప్రభుత్వం అధికారం చేపట్టిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకాన్ని అమలు చేసిందన్నారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించిందని, ఇప్పటి వరకు వనపర్తి జిల్లాలో దాదాపు 61 లక్షల మంది మహిళలు ఈ పథకాన్ని వినియోగించుకున్నారన్నారు.ప్రయాణ చార్జీల భారం తగ్గిపోవడం తో మహిళలు దాదాపు రూ.24 కోట్ల 84 లక్షలు ఆదా చేసుకున్నట్లయిందన్నారు.

## ప్రజా సమస్యలు తీర్చేందుకు ప్రజావాణి..

జిల్లాలోని ప్రజల వివిధ సమస్యలు తీర్చేందుకు కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, ఇట్టి కార్యక్రమంలో ప్రజలనుండి అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారానికై ఎప్పటికప్పుడు సంబందిత శాఖాధిపతులకు సూచనలను ఇచ్చి పరిష్కరించడం జరుగుతున్నదని వెల్లడించారు.

## రైతులకి రైతు భరోసా లబ్ది..

యాసంగి పంటకు పెట్టుబడి సాయంగా ప్రభుత్వం జిల్లాలోని రైతులందరికీ 'రైతు భరోసా' నిధులు పంపిణీ చేసిందన్నారు. వనపర్తి జిల్లాలో 1,74,993 మంది రైతులకు సుమారుగా రూ180 కోట్ల 50 లక్షలు వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేనంత వేగంగా మే 6వ తేదీ లోగా నేరుగా జిల్లాలో లోని 1,74,993 మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లో ఈ నిధులు జమ చేయడం జరిగిందన్నారు.

## బడి బయట పిల్లలు ఉండొద్దని బడిబాట కార్యక్రమం..

ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. అన్ని పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేసిందని తెలిపారు. పేదరిక నిర్మూలన, ఆర్థిక సమానత్వం సాధించడానికి విద్యకు మొదటి ప్రాధాన్యం ఉందని. ప్రతి ఒక్కరూ చదువుకునే విధంగా కృషి చేయాలని కోరుచున్నానన్నారు. అమ్మాయిల చదువు ఇంటికి వెలుగు అవుతుంది, కాబట్టి అమ్మాయిలను కేవలం పదవతరగతి లేదా ఇంటర్మీడియట్ వరకు మాత్రమే కాకుండా ఉన్నత విద్యలు చదివించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించటమే కాకుండా నైపుణ్య వంతులైన ఉపాధ్యాయుల ద్వారా బోధన జరుగుతుందన్నారు.

భారత దేశంలో ప్రభుత్వాలు ప్రజాస్వామ్య యుతంగా ప్రజల చేత ఎన్నుకోబడతాయని, ప్రజలు ఓటు అనే ఆయుధం ద్వారా తనకు నచ్చిన వ్యక్తిని పాలకుడిగా ఎన్నుకునే హక్కు రాజ్యాంగం కల్పించినదన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించి నప్పుడే ప్రజాస్వామ్య విలువలు నిలబడతాయని పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికలను వనపర్తి జిల్లాలో అత్యంత పారదర్శకంగా నిర్వహించడంలో సహకరించిన జిల్లా ప్రజలు, రాజకీయ ప్రతినిధులు, పోలీస్ శాఖ, జిల్లా యంత్రాంగం నుండి అహర్నిశలు పనిచేసిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ జిల్లా అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు. మన రాజ్యంగ నిర్మాతలు ఆశించినట్టు ప్రగతి ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా ప్రతి ఒక్కరం పరస్పర సహకారంతో శక్తివంచన లేకుండా కృషి చేద్దామని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లా అభివృద్ధిలో భాగస్వాములైన ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు శాంతి భద్రతల నిర్వహణలో అహర్నిశలు కృషి చేస్తున్న జిల్లా పోలీస్ యంత్రాంగానికి, ప్రింట్ మరియు ఎలెక్ట్రానిక్ మీడియా పాత్రికేయులకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నానన్నారు. అలాగే కార్యక్రమంలో పాల్గొన్న బాలబాలికలకు నా ఆశీస్సులు అందజేస్తూ మీ అందరికీ మరొక్కసారి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేస్తున్నానని తెలియజేస్తూ కలెక్టర్ ప్రసంగాన్ని ముగించారు. కార్యక్రమంలో ఎంపీపీ కిచ్చారెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఏఓ భాను ప్రకాష్, ఆర్డివో పద్మావతి, జడ్పీ సీఈఓ యాదయ్య, డిప్యూటీ సీఈఓ రామ మహేశ్వర్, జిల్లా స్థాయి అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

ఫోకస్ న్యూస్ పెద్దవంగర:

పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు నియోజకవర్గ ఇన్చార్జి అనుమల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గార్ల ఆదేశాల మేరకు ఉదయం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమ అమరవీరులకు నివాళులర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించి ఉద్యమకారులను సన్మానించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించిన మండల అధ్యక్షులు మధుసాని సురేష్ గారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కోట్లాది ప్రజల ఆకాంక్ష లక్షలాది ఉద్యమాల పోరాటం వందలాదిమంది అమరవీరుల చిరకాల స్వప్నం తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన శ్రీమతి సోనియా గాంధీ వల్లనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ల ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేశారు ఏఐ సీసీ అగ్ర నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీ గారు కాంగ్రెస్ రాష్ట్రంలో దేశంలో స్వరాష్ట్ర కలను సాకారం చేస్తే అధికారం కోల్పోతాం అని తెలిసి కూడా రాజకీయ స్వాలంబానికి గురికాకుండా ప్రజల శ్రేయస్సు కోరి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ స్వరాష్ట్రకాలను సహకారం చేశారన్నారు ఉమ్మడి రాష్ట్రంలో అణిచివేత నిర్బంధం బానిసత్వం నిరాధారణలో నివసిస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సహకారమే లక్ష్యంగా తొలి మలిదశ ఉద్యమాలలో ప్రాణాలు అర్పించిన అమరవీరులను తెలంగాణ ప్రజలు గుండెల్లో గుడి కట్టుకున్నారు నూతన రాష్ట్ర చిహ్నం గత రాష్ట్ర చిహ్నంలో చార్మినార్ కాకతీయ తోరణం ఉన్నట్లు రాచరికపు ముద్రలకు బదులుగా నూతన రాష్ట్ర చిహ్నంలో తెలంగాణ సాంస్కృతి ఉట్టిపడేలా ఉద్యమస్ఫూర్తి అమరవీరుల త్యాగాల ప్రతిభమించేలా రాష్ట్ర అధికార చిహ్నానికి తుది మెరుగులు దిద్ది ప్రజాస్వామ్యం కోసం తెలంగాణ ఉద్యమం ప్రతిభ మించేలా మూడు సింహాల గుర్తులు ఉన్నాయి అని అన్నారు ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమాన్ని రగిలించడంలో యూత్ సామాన్య ప్రజల్లో తెలంగాణ సాహితి కళాకారుల పాత్ర అద్వితీయం అమోఘం జర్నలిస్టులు రచయితలు తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని విశ్లేషణలో ప్రజలలో ఆలపింపజేస్తూ వాగ్గయకారులు తమ పాటలతో గజ్జగట్టి యువతరాన్ని పోరాటానికి సిద్ధం చేశారు అన్ని పాఠశాలలో జాతీయ ఉద్యమం నాటి వందేమాతరం గీతానికి సమానంగా తెలంగాణ ఉద్యమంలో జయ జయహే తెలంగాణ గీతం ప్రాధాన్యత సంచరించుకుంది అని అన్నారు తెలంగాణ రాష్ట్ర గీతంగా ఖరారు చేసిన జయ జయహే తెలంగాణకు తిధి మెరుగులు దిద్ది గీతంలో భావం భావోద్వేగం అస్థితత్వం మారకుండా కవి అదే శ్రీ సూచనల మేరకు కీరవాణి కొన్ని మార్పులు చేశారన్నారు మొదట ఉన్న జయ జయ గీతం ఆంధ్రకు చెందిన సినీ గాయకుడు రామకృష్ణ పాడించినది ఇప్పుడు అదే సాంప్రదాయానికి కొనసాగింపగా కీరవాణిచే పారించారన్నారు. ఈ విషయం తెలవని టిఆర్ఎస్ నాయకులు అవివేకంతో మాట్లాడుతున్నారన్నారు అన్నారు. పెత్తందారులపై తిరుగుబాటు పోరాటం చేసిన చాకలి ఐలమ్మ ప్రజాకారులపై తుపాకీ ఎక్కిపెట్టిన మల్లు స్వరాజ్యం వంటి వీర మహిళల స్ఫూర్తితో ఆత్మగౌరవం ప్రారంభించేలా తెలంగాణ తల్లి విగ్రహం రూపకల్పన జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో పెదవంగరం మండల ఎంపీపీ ఎర్ర సబితా వెంకన్న మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి పొడి శక్తి సైదులు ఓరిగంటి సతీష్ బీసీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ చిహ్నాన్ని మార్చడం సరికాదు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ముద్దం నరసింహ యాదవ్
- కెసిఆర్ ఆదేశాల మేరకు మూడు రోజులు కార్యక్రమాలు
- బిఆర్ఎస్ నాయకులు ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు

ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్:

గత బిఆర్ఎస్ ప్రభుత్వం రూపొందించిన తెలంగాణ చిహ్నాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం మార్చడం, ప్రజలను అవమానపరచడమేనని, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తెలిపారు. ఆదివారం నాడు ఓల్డ్ బోయిన్ పల్లి 119వ డివిజన్ లో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముద్దం నరసింహ యాదవ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న స్వరాష్ట్రంలో సమానత్వం దిశగా ముందుకు వెళ్లాలని, మరి అదేవిధంగా డివిజన్ ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్, కర్రి జంగయ్య, మన్నే ఉదయ్ యాదవ్, హరినాథ్, ఖదీర్, మట్టి శ్రీనివాస్, బుర్రి యాదగిరి, దేవి, బాలరాజ్, చందు యాదవ్, వెంకట్ యాదవ్, మల్లేష్ యాదవ్, మక్కల సత్యనారాయణ, జె. రాజు గౌడ్, గణేష్, సలీం, సర్వర్, సాయిలు, గణేష్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారు

- పదేళ్ల తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ అనేక సంక్షేమాలను చేపట్టారు
- జక్కుల మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:

కంటోన్మెంట్ ఉప ఎన్నికలో భారీ మెజారిటీతో తన విజయం ఖాయమని కంటోన్మెంట్ బారాసా అభ్యర్థి నివేదిత ధీమా వ్యక్తంచేశారు.. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బోయిన్ పల్లి లో బారాస నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో న్యూ బోయిన్ పల్లి ప్లే గ్రౌండ్ సమీపంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి పది సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో గత పది సంవత్సరాలలో బారాస ఆధ్వర్యంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు గొప్పగా



సాగాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన తెలంగాణ చిహ్నాన్ని మార్చడం సరైన చర్య కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజు, నర్సింగ్, విజయ్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల సంబరాలు..

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి ఘన విజయం సాధించడంతో వనపర్తిలో బిఆర్ఎస్ నాయకులు బాణాసంచా పేల్చి సంబరాలు జరుపు కున్నారు. జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ ఎస్ శ్రేణులు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఇంటి ముందు బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అనతి కాలంలోనే ప్రజల తిరస్కరణకు గురైందని అందుకు నిదర్శనమే తమ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి 108 ఓట్ల తేడాతో ఘన విజయం సాధించారని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మండల అధ్యక్షులు మాణిక్యం ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి నాయకులు చిట్యాల రాము కౌన్సిలర్లు కాగితాల లక్ష్మీనా రాయణ కంచె రవి బండారు కృష్ణ పెండెం నాగన్న యాదవ్ కో ఆప్షన్ సభ్యులు ఇమ్రాన్ సూర్యవంశం గిరి చీర్ల శ్రీనివా సులు చిలక సత్యం జోయబ్ క్రాంతి దేగ మహేశ్వర్ రెడ్డి యుగంధర్ రెడ్డి డానియల్ పానుగంటి సురేష్ దేవర్ల నరసింహ మోహన్ కుమార్ యాదవ్ నందిమల్ల సుబ్బు గోర్ల ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సోనియా గాంధీ, అమరుల త్యాగంతోనే

# తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు

## సోనియా గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకుల పాలాభిషేకం



**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:**
కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ, అమర వీరుల త్యాగాలతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని కాంగ్రెస్ నాయకులు ఉద్ఘాటించారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు పెంటన్న యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ చిత్రపటానికి పలువురు నాయకులు పాలాభిషేకం చేసిన తర్వాత పెంటన్న యాదవ్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి ఆధ్వర్యంలో 2000 సంవత్సరంలో వనపర్తి గడ్డమీద 42 మంది శాసనసభ్యులతో సంతకాలు పెట్టించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అంకురార్పణ చేశారని కొనియాడారు. చిన్నారెడ్డి స్ఫూర్తి వల్ల ఎందరో తెలంగాణ ఉద్యమాన్ని ఎత్తుకొని చివరికి సోనియా గాంధీని ఒప్పించి రాష్ట్రం ఏర్పాటు చేసుకున్నామన్నారు. అలుపెరుగని ఉద్యమాలతో ఎంతోమంది యువత ఆత్మ బలిదానాలు చేసుకున్నదని వారి ఆత్మలు శాంతించి వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఐ. సత్యా రెడ్డి, మండల ఉపాధ్యక్షులు వాకిటి శ్రీనివాసులు, సింగిల్ విండో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మోజర్ల మాజీ సర్పంచ్ గట్టు మన్యం, నాయకులు త్రినాథ్ పల్లె సత్యనారాయణ రఘు వహీద్ గట్టు రాజు మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి మాజీ సర్పంచ్ వెంకటస్వామి సింగిల్ విండో డైరెక్టర్ వాకిటి నరేష్ కొండ రవీందర్ రెడ్డి బాలరాజు ప్రవీణ్ రెడ్డి బాలచందర్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**ఫోకస్ న్యూస్ పెద్దవంగర:**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ తెచ్చిన కేసీఆర్ సారథ్యంలో ఉప్పరగూడెం గ్రామంలో జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులు గ్రామంలో వెలుగుతూ ఉన్నాయి. ఇది తెలంగాణ వచ్చిన సందర్భంలో కేసు చేసిన అభివృద్ధి పనులే ఈరోజు ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తూ ఉన్నారు ఇది తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ తెచ్చిన కెసిఆర్ సారథ్యంలో ఈ పది సంవత్సరాల పండుగ సందర్భంగా ఉప్పరగూడెం గ్రామంలో జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులు గ్రామంలో వెలుగుతున్నాయి ఇది తెలంగాణకు వచ్చిన సందర్భంలో కేసు చేసిన అభివృద్ధి పనులు ఈరోజు ప్రజల సుఖ సంతోషాలతో జీవిస్తున్నారు ఇది తెలంగాణ ప్రజల సంతోషం ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు నీలం సోమయ్య జెండా ఆవిష్కరించడం జరిగింది. జిల్లా టిఆర్ఎస్ పార్టీ నాయకులు దుంపల సమ్మయ్య పార్టీ మైనారిటీ అధ్యక్షులు మాజీ ఉపసర్పంచ్ మేకల శ్రీనివాస్ సోమ సతీష్ పాలకుర్తి నియోజకవర్గం దుంపల వేని సాగర్ తదితరులు పాల్గొన్నారు.






## సామాజిక సేవ చేయడంలో

# సంతృప్తినిస్తుంది

■ తెలంగాణ దంతోజు శ్రీనివాస చారి

**నేటి ఫోకస్ న్యూస్, రంగారెడ్డి:**
రంగారెడ్డి జిల్లాలో కందుకూరు మండలం రాచులూరు గ్రామంలో యువతకు క్రికెట్ కిట్టుతో పాటు టీ షర్టు పాయింట్లు అందించిన తెలంగాణ దంతోజు శ్రీనివాసాచారి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవ చేయడం ద్వారా ఎంతో సంతృప్తినిస్తుందని ఆయన తెలిపారు సామాజిక సేవ చేయాలని ఒక మంచి ఆలోచనతో గత కొన్ని సంవత్సరాలుగా అనేక రకమైన సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాను సామాజిక సేవ చేయడం ఈ మానవ జన్మ సుకృతం అని ఆయన కొనియాడారు  భగవంతుడు మనకిచ్చిన సంపాదనలోని కొంత మొత్తాన్ని సామాజిక సేవ కోసం ఖర్చు చేయాలని ఆయన కోరారు ప్రతి ఒక్కరు కూడా తనకు తోసిన విధంగా సేవ కార్యక్రమాలు చేయాలని  ఆయన అన్నారు తన పుట్టిన ఊరు కోసం తాను పెరిగిన రాచులూరు గడ్డ కోసం భవిష్యత్తులో మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తానని యువత ఆటలు ఆడడం వలన  శరీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి ద్రోహదపడతాయని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో యువ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్:**
తెలంగాణ భవన్ లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకల్లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మాజీ ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్సీలు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## రోడ్డు యాక్సిడెంట్ లో మృతి చెందిన కృష్ణరాజు స్వర్ణకుమారి కుమారులకు మార్పు స్వచ్ఛంద సంస్థ 5000 చేయూత

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి
మాగి ముఖేష్,బోనకల్లు జూన్ 02:

బోనకల్ మండలం గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన నల్లమల్ల చంద్రరావు నల్లమల్ల మాణిక్యం, నల్లమల్ల కృష్ణరాజు,నల్లమల్ల స్వర్ణకుమారి, వారితో పాటు మరో ఇద్దరు హైదరాబాదు నుండి విజయవాడ వెళ్తుండగా కోదాడ దగ్గర రోడ్ యాక్సిడెంట్లు మృతి చెందగా బోనకల్ మనం రిపోర్టర్ మంద సత్యానందం, ద్వారా విషయం తెలుసుకున్న వైరా పట్టణానికి చెందిన మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత,వారు నిరుపేద కుటుంబం అయినందువలన శనివారం గోవిందపురం గ్రామంలో వారి ఇంటిదగ్గర నల్లమల్ల కౌశిక్ కార్తికుల కు మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత, మాట్లాడుతూ.ఒకే కుటుంబంలో ఆరుగురు చనిపోవడం చాలా బాధాకరమని మానవత్వంతో దాతలు ముందుకు వచ్చి కౌశిక్ కార్తీక్ మరో ఇద్దరు పిల్లలను సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.సమాజం పట్ల బాధ్యతగా ఆపదలో ఉన్నవారికి తమవంతు సహాయ సహకారాలు అందజేస్తున్న మార్పు స్వచ్ఛంద సంస్థ సభ్యులు,శ్రేయోభిలాషులను పలువురు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ సెక్రెటరీ కోట కాటయ్య, వైయస్సార్ పార్టీ నాయకులు ఐరుగు జానేష్ బిఆర్ఎస్ నాయకులు జెట్టెం వీరబాబు, మనం రిపోర్టర్ మందా సత్యానందం, కొత్తపల్లి జాను వారి కుటుంబ సభ్యులు నల్లమల్ల పరుశురాం, నల్లమల్ల రమేష్, కిట్టమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## నాగ్సాన్‌పల్లిలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

(నేటి ఫోకస్ న్యూస్) మెదక్ ప్రతినిధి/ జూన్ 2 :

మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగ్సన్ పల్లి గ్రామంలో 11 వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని గ్రామ సెక్రెటరీ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, పార్శ నర్సింలు గుప్త,ఇంద్రసేనారెడ్డి,మోహన్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, నాగభూషణం,సిరాజ్, తలారి నర్సింలు, ఉస్మాన్, అంతు శ్రీనివాస్, అంగన్వాడి అధికారులు,గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# జూన్ 2 బ్లాక్ డేగా నిర్వహిస్తాం

- పోలీస్ ఉద్యమకారుడు అర్ధనగ్న ప్రదర్శన
- తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టినందుకు పోలీసు శాఖ నుంచి తొలగింపు
- రాష్ట్ర గేయాన్ని కీరవాణితో పాడించడం ఉద్యమకారులను అవమానపరచడమే
- కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను కించపరుస్తుంది
- గాంధీభవన్‌లో జై తెలంగాణ అని నినాదం చేసిన పోలీస్ ఉద్యమకారుడికి అవమానం

ఫోకస్ న్యూస్ సికింద్రాబాద్ కంటోన్మెంట్:

తెలంగాణ దశాబ్ది వేడుకలు ఘనంగా జరుగుతున్న వేళ కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యమకారుల నిరసన సెగ తగిలింది. తెలంగాణ రాష్ట్రం సిద్ధించి పది సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ గత ప్రభుత్వం, ఇటీవల ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం తనకు సరైన గుర్తింపు ఇవ్వడం లేదని, తెలంగాణ తల్లి విగ్రహాన్ని నెలకొల్పినందుకు తనను పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగం నుండి కూడా తీసివేసారని ఆవేదన వ్యక్తం చేస్తూ, తెలంగాణ తల్లి విగ్రహం ముందు ముల్యా సంజీవ్ ప్లే కార్డు ప్రదర్శిస్తూ, అర్ధనగ్న ప్రదర్శన చేసి తన ఆవేదనను వ్యక్తం చేశారు. ఓవైపు తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వేడుకలు జరుగుతున్న సమయంలో బోయిన్ పల్లిలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ముల్యా సంజీవ్ అర్ధనగ్న ప్రదర్శన చేసి నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని నెలకొల్పినందుకు పోలీసు శాఖ నుంచి తనను తప్పించారని ఆయన అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ వారికి సరైన గౌరవం గుర్తింపు ఇవ్వకపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి సరైన న్యాయం చేయాల్సిన బాధ్యత ఉందని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర గీతాన్ని పక్క రాష్ట్రానికి చెందిన కీరవాణి లాంటి వారితో పాడించడం చూస్తుంటే ఇంకా సమైక్య రాష్ట్రంలోనే ఉన్నామా అనే భావన కలుగుతుందని అన్నారు. పరేడ్ గ్రౌండ్ లో కవులు కళాకారులు ఉద్యమకారులను సన్మానించిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి తాను కనిపించలేదా ? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం అసలైన ఉద్యమకారులను విస్మరించకుండా వారిని గౌరవించాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి అమరవీరుల కుటుంబాలకు ఉద్యమకారులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా ముగిసిన వేసవి శిక్షణ శిబిరాలు

- పిల్లలు క్రీడల్లో రాణించేందుకే వేసవి శిక్షణ శిబిరాలు
- స్పోర్ట్స్ చైర్మన్ జంపన్న ప్రతాప్

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:

కంటోన్మెంట్ ప్రాంతంలో పిల్లలు క్రీడల్లో రాణించేందుకు కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ తరపున వేసవి శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నామ ని, అసోసియేషన్ చైర్మన్ జంపన ప్రతాప్ పేర్కొ న్నారు. మే 13వ తేదీ నుండి జూన్ రెండవ తేదీ వరకు నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరాల ముగింపు కార్యక్రమాన్ని ఆదివారం బోయిన్ పల్లి క్రీడా మైదానంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ క్రీడల్లో శిక్షణ తీసుకున్న పిల్లలకు ధ్రువీకరణ పత్రాలు, టీ షర్టులను అందజేశారు. ఈ సందర్భం గా జంపన ప్రతాప్ మాట్లాడుతూ.. గతంలో బోయిన్ పల్లి క్రీడామైదాన్ని కబ్జా చేసేందుకు అనేకమంది ప్రయత్నించారని, తనతో పాటు స్పోర్ట్స్ అసోసియేషన్ కు చెందిన సభ్యుల తో పాటు, స్థానికంగా ఉన్న బస్తి పెద్దలు నాయకులు అందరం కలిసి కబ్జాలను అడ్డుకుని మైదానాన్ని కాపాడమ న్నారు. ఒకసారి బోర్డు సభ్యులుగా గెలిచినవారు భవనాలు,కార్లు కొంటున్నారని, తాము అనేకమార్లు గెలిచినప్పటికీ ప్రజాసేవకు అంకితమై క్రీడల నిర్వ హణకు సహకరిస్తున్నామని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి ప్రభు కుమార్ గౌడ్, సభ్యులు మునిరాజ్, వెటరన్ క్రీడాకారుడు మర్రి లక్ష్మా రెడ్డి,వి ట్టల్ రెడ్డి, సుభాష్ అగర్వాల్, శ్రీనివాస్, భరత్, కుస్తీ కోచ్ సాయిబాబా యాదవ్, ముప్పిడి మధుకర్, మాలాద్రి, యాదగిరి, షకీబ్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.











# అమరవీరుల త్యాగఫలమే స్వరాష్ట్రం

- గత ప్రభుత్వం అమరవీరులను విస్మరించింది
- ప్రజాపాల సక్రమంగా నడుస్తుంది
- బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్

**ఫోకస్ న్యూస్ సికింద్రాబాద్ కంటోన్మెంట్:**

సురాష్ట్రం కోసం ఎంతోమంది ఉద్యమాలు చేసి అమరులయ్యారని, వారి త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపన్న ప్రతాప్ తెలిపారు. న్యూ బోయిన్ పల్లి లోని ప్లేగ్రౌండ్ సమీపంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పలువురు ఉద్యమకారులతో కలిసి, జంపన్న ప్రతాప్ ముఖ్యఅతిథిగా హాజరై వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా జంపన్న ప్రతాప్ మాట్లాడుతూ... టిఆర్ఎస్ ప్రభుత్వం గత ఉద్యమకారులను విస్మరించిందని, ఉద్యమ కారులను, అమరుల కుటుంబాలను ఈరోజు కూడా పట్టించుకోలేదు కాబట్టి, ప్రజలు సరైన నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజాపాలన సక్రమంగా సాగుతుందని ఆయన తెలిపారు. ప్రభు గుప్తా, విట్టల్ రెడ్డి, మురళీకృష్ణ, లక్ష్మారెడ్డి, తదితరులను జంపన ప్రతాప్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేత ముప్పిడి మధుకర్, సిరాజ్, షాకీబ్, హుస్సేన్, మునిరాజు, అజిత్ కళ్యాణ్, కంపెల్లి శ్రీకాంత్, జాజుల క్రాంతి, వరప్రసాద్, పవన్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## దేవుళ్లను పూజిస్తే ప్రశాంతత

- ప్రతి సంవత్సరం అమ్మవారికి పట్టు వస్త్రాలతో ముడి బియ్యం
- బల్కంపేట ఎల్లమ్మ ఆశీస్సులు ప్రజలపై ఉండాలని ప్రత్యేక పూజలు

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**

దేవుళ్లను పూజిస్తే ఎంతో ప్రశాంతత లభిస్తుందని, న్యూ బోయిన్ పల్లి సోషల్ వర్కర్ రామారావు తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలందరినీ చల్లగా చూడాలని, ప్రతి సంవత్సరం బల్కంపేట రేణుక ఎల్లమ్మ వాళ్లకు మహా బోనం, నైవేద్యం సమర్పించడం జరుగుతుందని, సోషల్ వర్కర్ రామారావు తెలిపారు. ఆదివారం నాడు బల్కంపేట ఎల్లమ్మ తల్లికి ప్రతి సంవత్సరం అమ్మవారికి పట్టు వస్త్రాలతో ఒడి బియ్యం సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని, అమ్మవారిని పూజిస్తే కోరిన కోరికలు నెరవేర్తాయని, అదేవిధంగా ఎంతో ప్రశాంతత ఇస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహేందర్ సోను ఆనంద్ , సువర్ణ, మల్లీశ్వరి, భవాని, బబ్లు, విజయ్, రాహుల్, హరీష్, రోహిత్, విక్కీ, శరత్, వివేక్, భాను, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

### ప్రతి ఒక్కరి ఆత్మగౌరవం కాపాడడమే ప్రజా తెలంగాణ:బీపీ నాయక్

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్, బోనకల్లు జూన్ 02:**

బోనకల్ తెలంగాణలో బానిసత్వం, దొరల పోకడ పోయి స్వేచ్ఛాయుత అసలైన ప్రజా తెలంగాణ వైపు పయనిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నాయకులు బీపీ నాయక్ అభిప్రాయ పడ్డారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకలలో ఆయన పాల్గొని తెలంగాణ అమర వీరులను స్మరించుకొని జాతీయ నాయకులకు తెలంగాణ వీరులకు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికి సమాన హక్కులను కల్పిస్తూ రాష్ట్ర ఆదాయాన్ని అన్ని వర్గాల వరకు సమానంగా పంచుతామని, అందరికీ సమాన అవకాశాలను కల్పిస్తూ ప్రగతి దిశగా రాష్ట్రాన్ని నడుపుతూ దేశంలోనే తెలంగాణ మోడల్‌ను ఆవిష్కరిస్తామని అని అన్నారు.ఎగ్జిట్ పోల్స్ గురించి మాట్లాడుతూ.. మారుతున్న కాలంలో ఎగ్జిట్ పోల్స్ కి ప్రాచుర్యం సంతరించిందని, అలాగే ఎగ్జిట్ పోల్స్ వ్యాపారమైందని తెలియజేశారు. రాష్ట్రంలో సుమారు 1200 కోట్ల రూపాయలు బెట్టింగ్ రూపంలో చేతులు మారుతున్నాయని, వీటిలో కొంత షేర్స్ ఎగ్జిట్ పోల్స్ యాజమాన్యాలకు వెళ్తాయని, దయచేసి ఎగ్జిట్ పోల్స్ ట్రాప్ లో పడి నష్టపోవద్దని సూచించారు. జూన్ 4న ఎగ్జాక్ట్ పోల్ ఫలితాలను ఆస్వాదించమని, రాష్ట్రంలో అత్యధిక ఎంపీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుస్తాదని తన అభిప్రాయాన్ని తెలియజేశారు.

## తెలంగాణ చిహ్నాన్ని మార్చాల్సిన అవసరం లేదు సంక్షేమ పథకాలు అమలు చేయండి

### – పాండు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా అవతరణ దినోత్సవ వేడుకలు

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ :**

గులాబీ బాస్ కెసిఆర్ ఆదేశాల మేరకు దశబ్ది ఉత్సవాలను మూడు రోజులు నిర్వహించాలని తెలిపారని, అందులో భాగంగానే రెండో రోజు ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని, కంటోన్మెంట్ బోర్డు 6వ వార్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్ తెలిపారు. ఆరో వార్డు సెంటర్ పాయింట్ దగ్గర పాండు యాదవ్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత హాజరయ్యారు. ఈ సందర్భంగా నివేదిత, పాండు యాదవ్ లు మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని, నేడు అమలు కాని ఆమెతో ప్రజలను మభ్యపెట్టి అధికారులకు వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని కేసీఆర్ తెలంగాణ చిహ్నాన్ని రూపొందించారని తెలిపారు. తెలంగాణ చిహ్నాన్ని మార్చాల్సిన అవసరం లేదని, ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తే సరిపోతుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## జాతీయ జెండాను ఆవిష్కరించిన మెదక్ ఎమ్మెల్యే రోహిత్

**(నేటి ఫోకస్ న్యూస్) మెదక్ ప్రతినిధి / జూన్ 2:**

మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మైనంపల్లి రోహిత్ రావు పదకొండవ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మెదక్ నియోజకవర్గ ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహానుభావులు త్యాగాల వలన తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది అన్నారు. వారి కలలను వమ్ము చేయకుండా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి దేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణను అభివృద్ధి చేయడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, రాజిరెడ్డి,జీవన్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు, మెదక్ నియోజక వర్గ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేటలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ సంబరాలు

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి, బామిని రఘుపతి (తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్)– జూన్2:**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సదాశిపేట పట్టణంలో ఆదివారం నాడు స్థానిక పోలీస్ కార్యాలయం పై పట్టణ సీఐ మహేష్ గౌడ్ వారి సిబ్బందితో జాతీయ జెండా ఆవిష్కరించారు. సర్వం త్యాగం చేసిన అమరవీరుల ఆకాంక్షలు ఆశయాల సాధనగా దిశగా అందరం కృషి చేయాలని పట్టణ సిఐ మహేష్ గౌడ్ అన్నారు